**పత్రికా ప్రకటన** **తేది.21.05.2018.**

# గుట్కా, ఖైనీ తయారు చేసి వాటితోపాటు గంజాయిని విజయాడ తీసుకుని వచ్చి విక్రయిస్తున్న తొమ్మిది మంది నిందితులు అరెస్ట్ చేసిన విజయవాడ పోలీసులు

గుట్కా, ఖైనీ మరియు గంజాయిని అక్రమంగా తీసుకిని వస్తున్న వారిపై విజయవాడ పోలీస్ కమీషనర్ గారి ఆదేశాలపై కమీషనరేట్ పరిధిలో ముఖ్యమైన షాపులపై విజయవాడ పోలీసులు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రమంలో పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లి గూడెం, ఉండి గ్రామం మరియు గుంటూరు జిల్లా వెంగళాయ పాలెంను కేంద్రంగా చేసుకుని వివిధ ప్రాంతాలకు గుట్కా, ఖైనీ మరియు గంజాయిలను తరలిస్తుండగా పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు గుట్కా, ఖైనీ మరియు గంజాయిని భారీ మొత్తంలో పట్టుకుని, నిందితులను అదుపులోకి తీసుకోవడం జరుగుతోంది. గుట్కా, ఖైనీలను అక్రమ తయారీని కట్టడి చేసే క్రమంలో తొలుత గుట్కా మరియు ఖైనీ తయారీకి పాల్పడుతున్న పాత్రదారులను అదుపులోకి తీసుకోవడం, తద్వారా ముఖ్య సూత్రదాలను అరెస్ట్ చేసి, గుట్కా మరియు ఖైనీ అక్రమ తయారీ మూలాలను ఛేదించడం జరుగుతోంది.

ఈ నేపథ్యంలో గుట్కా మరియు ఖైనీలను తయారు చేసి విజయవాడలోని వివిధ ప్రాంతాలలోని షాపులకు తరలించేందుకు ప్రయత్నిస్తున్న ఏడుగురు వ్యక్తులను మరియు విజయవాడలో షాపులలో విక్రయిస్తున్న ఇద్దరుమహిళలను అజిత్‌సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి **1) న్యూ ఆర్.ఆర్. పేటలో ఏరియాలో ఏడుగురు నిందితులను, 2) దేవీనగర్, రైల్వే ట్రాక్ సమీపంలో ఇద్దరు నిందితులను అరెస్ట్** చేసి వారి వద్ద నుండి 88,674 గుట్కా మరియు ఖైనీ ప్యాకెట్‌లను, గుట్కా మరియు ఖైనీ తయారు చేయడానికి ఉపయోగించు ముడి సరుకు, యంత్ర సామాగ్రిని మరియు 2,150 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**నిందితుల వివరాలు :**

1) విజయవాడ, న్యూ ఆర్.ఆర్ పేటకు చెందిన షేక్ సైబీ (35)
2) పశ్చిమ గోదావరి జిల్లా, ఉండికి చెందిన కెల్లా రామారావు(55)
3) పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లికి చెందిన చెర్లంచర్ల ప్రసాద్ (39)
4) గుటూరు జిల్లా, తాడేపల్లికి చెందిన మన్నెం శ్రీలేఖ (19)
5) రాజమింఢ్రి, మొవ్వ వీదికి చెందిన రాసంశెట్టి రమేష్ (40)
6) రాజమింఢ్రి, మంగళవారి పేకు చెందిన దాసరి పైడి రెడ్డి (33)
7) రాజమింఢ్రి, తిలక్‌రోడ్డుకు చెందిన దెంటకుర్తి సుబ్రహ్మణ్యం (46)
8) గుంటూరు జిల్లా, బోరింగ్ పంపు సెంటర్‌కు చెందిన పాలేటి గోపి (35)
9) గుంటూరు జిల్లా, పాత గుంటూరు, యాదవల బజార్‌కు చెందిన సంబూ వెంకట సుబ్రహ్మణ్యం (56)
10) బోలిశెట్టి కామేశ్వర రావు అలియాస్ కామేష్ **(అరెస్ట్ కావలసి ఉన్నది)**

విచారణలో.. పై నిందితులలో షేక్ సైబీ మరియు మన్నెం శ్రీలేఖ విజయవాడలో కిరాణా షాలులను నడుపుతూ చట్టవ్యతిరేకమైన గుట్కాలను గుంటూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లాలనుండి తయారీ దారుల ద్వారా కొనుగోలు చేసి వాటిని విజయవాడలో విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో షేక్ సైబీ పశ్చిమ గోదావరి జిల్లా ఉండికి చెందిన కెల్లా రామారావు, చెర్లంచర్ల ప్రసాద్‌లు గుట్కాలను తయారు చేసి విజయవాడ తీసుకుని వచ్చి షేక్ సైబీ ద్వారా వ్యాపారం చేస్తున్నారు. మన్నెం శ్రీలేఖ రాజమింఢ్రి చెందిన రాసంశెట్టి రమేష్, దాసరి పైడి రెడ్డి, దెంటకుర్తి సుబ్రహ్మణ్యం తయారీ దారుల ద్వారా గుట్కాలను కొనగోలు చేసి వాటిని విజయవాడలో విక్రయిస్తున్నారు.

పై వారితో పాటు గుంటూరు జిల్లాకు చెందిన పాలేటి గోపి, సంబూ వెంకట సుబ్రహ్మణ్యం, బోలిశెట్టి కామేశ్వర రావు అలియాస్ కామేష్‌లు కూడా విజయవాడ, దేవీనగర్, రైల్వే ట్రాక్ సమీపంలో గుంటూరు, వెంగళాయ పాలెం నుండి నేరుగా వారే గుట్కాలను తయారు చేసి తీసుకుని వచ్చి వీరు విక్రయిస్తున్నారు.

ఈ నేపథ్యంలో షేక్ సైబీ మరియు మన్నెం శ్రీలేఖల సహకారంతో గుట్కా తమ వ్యాపారాన్ని విజయవాడకు మకాం మార్చడానికి ప్రయత్నిస్తుండగా పోలీసువారికి వచ్చిన సమాచారం మేరకు అజిత్‌సింగ్ పోలీసులు వివిధ ప్రాతాలలో దాడులు చేయగా పై నిందితులను ది.21.05.2018వ తేది అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 88,674 గుట్కా ప్యాకెట్‌లను, గుట్కా తయారు చేయడానికి ఉపయోగించు ముడి సరుకు, యంత్ర సామాగ్రిని మరియు 2,150 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. వీరితోపాటు బోలిశెట్టి కామేశ్వర రావు అలియాస్ కామేష్ పట్టుకునేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా ప్రజలకు ఆరోగ్యానికి హానికలిగించే గుట్కా, గంజాయి మరియు పొగాకు ఉత్పత్తులను తయారీ చేసిన, అమ్మిన మరియు కలిగిఉన్న వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మరియు ఇలాంటి వాటిని విక్రయిస్తున్నట్లు ఎవరికైనా తెలిస్తే పోలీస్‌వారికి డైల్ 100 ద్వారా సమాచారం ివ్వాలని ఈ సందర్భంగా తెలియ చేయడమైనది.

--xx--